కర్నూలు | నంద్యాల

వార్త

11 ఫిబ్రవరి , 2025 మంగళవారం పేజీలు 4

# శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా.. పల్లకి మహోత్సవం..!



**బనగానపల్లె, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి అమ్మవార్లకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆరోగ్య కరమైన భవిష్యత్..!

**: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం**

**: పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ : జిల్లా కలెక్టర్**

**కర్నూలు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుందన్నారు.. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒకరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఏదైనా కారణం చేత 10 వ తేదిన మాత్రలు అందని పిల్లలకు 17 వ తేదీన మాత్రలను అందచేస్తారని కలెక్టర్ తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని, అందువల్ల విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్‌బీఎస్‌కే శివీ డాక్టర్ శైలేష్ కుమార్, వైద్యాధికారి మాధవి, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..



# శ్రీశైలం మహాశివరాత్రి ఏర్పాట్లపై.. మంత్రుల సమీక్ష సమావేశం..!






**: బ్రహ్మోత్సవాలల్లో సామాన్య భక్తులకు పెద్దపీట: మంత్రి ఆనం**

**: ముఖ్యమంత్రి ఆదేశాలతో వైభవంగా బ్రహ్మోత్సవాలు: మంత్రి ఆనం**



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఈ నెల 19 నుండి మార్చి 01 వరకు జరుగునున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారంనాడు ఏపి మంత్రులు రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంశాఖ మంత్రి వి.అనిత,రోడ్లు, భవనాల శాఖ, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి వీరితో పాటు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు సంయుక్తంగా దేవస్థానం అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూం సమావేశ భవనంలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు దేవదాయ శాఖ ఇన్‌చార్జ్ కమీషనర్ కె.రామచంద్ర మొహన్, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి ఘనియా,ఎస్పి ఆధిరాజ్‌సింగ్ రాణా, జాయింటు కలేక్టర్ సి.విష్ణుచరణ్, ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ అజాద్, దేవస్థానం కార్యనిర్వహణాదికారి పాల్గోన్నారు.

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు పెద్దపీట:**

**మంత్రుల బృందం:** శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో వైభవంగా జరుగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని మంత్రుల బృందం జిల్లా,దేవస్థానం అధికారలును అదేశించారు.ఈ సందర్బంగా దేవదాయ దర్మదాయశాఖ మంత్రి అనంనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారి చేసారని అన్నారు.గత ఏడాది కంటే 30 శాతం అదికంగా భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకోని ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి భక్తునికి శ్రీస్వామి అమ్మవార్ల అనుగ్రహం పోందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని వ్యాక్యనించారు .హోర్డింగ్ ఏరియా,పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచిత మిని వాహానాల ఏర్పాట్లు ,దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు.11రోజుల మహాశివ రాత్రి కార్యక్రమాల్లో క్యూలైన్ల నందు భక్తులకు పాలు, మంచీనీరు, బిస్కెట్లు, అల్పాహరం, పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.అదే విధంగా 24,25,26,27, తేదిలలో నాలుగు రోజులపాటు క్యూలైన్లలో ఉన్న భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయాలని దేవ స్థానం అధికారులను ఆదేశించారు. క్యూలైన్ల లో ఎటువంటి తోక్కిసలాటలు జరుగుకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ట్రాపిక్ అంతరాయం లేకుండా పర్యవేక్షించేందుకు అవసరమైన మొటారు వాహానాలను ఏర్పాటు చేసుకో వాలని చెప్పారు.ఈక్రమంలో అటవిశాఖ చెక్‌పోస్టులు, దేవదాయశాఖ చెక్‌పోస్టులలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచితంగా వాహనాలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను అదేశించారు. రెవిన్యూ,పోలిస్,దేవదాయశాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రముఖుల దర్శనాలకు టైంస్లాట్లును ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎంఎల్ఏ సూచనలు ఆహ్వానించదగినవని పేర్కన్నారు. మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు విజయ వంతం అయ్యేలా అదికారులందరు పనిచేయాలని చెప్పారు.ఈ సమావేశానికి ముందుగా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి ఎం.శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను విపులంగా వివరించారు. సోమవారం ఉదయం దేవదాయశాఖ కమీషనర్ రామచంద్ర మొహన్, జిల్లా కలేక్టర్ జి.రాజకుమారి గనియా,పెస్టివల్ ఆధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ అజాద్‌లు భక్తుల క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు,కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారి చేసారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



**బనగానపల్లె, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండల పరిధిలోని కైప గ్రామంలో రూ.2కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపడుతున్న సిమెంట్ రోడ్డును రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని నాణ్యతలో ఎటువంటి రాజీపడవద్దని ఇంజనీర్లకు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## బ్రహ్మోత్సవాలకు మంత్రి బీసీ దంపతులను ఆహ్వానించిన ఆలయ ఈవో



**బనగానపల్లె, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని స్థానిక మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 25 నుండి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిలకు ఆలయ ఈవో బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డిలు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, సంగు శంకేశ్వరరెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, రామశేఖర్, బనగానపల్లె గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకు.. ఆతిథ్యం..!

- ప్రాణి చిన్నదే.. హాని పెద్దది..
- దోమల నివారణలో జిల్లా పంచాయతీ అధికారుల అలసత్వం..
- ఎక్కడికక్కడే పేరుకుపోతున్న చెత్త, చెదారం..
- దోమలతో అల్లాడుతున్న జనం..పెరుగుతున్న జ్వరపీడితులు..
- జిల్లాలో డేంజర్ బెల్స్ మోగిస్తున్న డెంగ్యూ..

**కోసిగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
"దోమలకు పలు ప్రాంతాలు ఆతిథ్యం ఇస్తున్నాయి.. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి.. పంచాయతీ అధికారుల అలసత్వం పుణ్యమా అంటూ ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి.. పొగపెడితే పోయే దోమలు మొండికేస్తుండటం ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది.. ఒక వైపు విష జర్వాల విజృంభన.. మరోవైపు దోమల దండయాత్రతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు..దోమల నిర్మూలనకు మస్కిటోకాయిల్లు..క్రిమి సంహారక మందుల్లో కొత్త కొత్త ఉత్పత్తులు వచ్చినా.. దోమలపై వాటి ప్రభావం క్రమంగా తగ్గిపోయింది. అపరిశుభ్ర వాతావరణం దోమలకు స్వాగతం పలుకుతున్నాయి.. దోమకాటు వల్ల వ్యాపిస్తున్న బోధకాలు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రాణాంతకం అవుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో జ్వరాల ప్రభావం ప్రబలుతుండడంతో పాటు మూలిగే వాడి నెత్తిన తాటి పండు పడిన చందంగా..చలి జ్వరంతో బాధపడుతున్న ప్రజలపై దోమల ప్రభావం కూడా మరింతగానే చూపుతోంది"..
'దోమ అన్నాక కుట్టక తప్పదు.. కుట్టాక దద్దూర్లు రాక తప్పదు! అనివార్యమగు ఈ విషయం గురించి శోకింప తగదు'.. జనన మరణాల గురించి భగవద్గీతలో చెప్పిన శ్లోకాన్ని ప్రస్తుతమున్న పరిస్థితులకు తగ్గట్లు మార్చేసుకుని.. ప్రజలు ఇలా సర్దుకుపోతున్నారు.. దోమ(మశకం).. బతికేది కేవలం 20రోజులు నుంచి 30 రోజులే.. అయితే చప్పట్లు కొడితే చచ్చిపోయే ఈ చిన్న ప్రాణి ఇప్పుడు అన్ని ప్రాంతాల ప్రజలను కబడ్డీ ఆడేస్తోంది.. పిసినారి చేత కూడా డబ్బులు ఖర్చు పెట్టిస్తోంది.. దోమల నియంత్రణ కోసం సంస్థగత సంఘాలు ఏడాదికి భారిగానే ఖర్చు పెడుతున్నారు.. అంతేకాక ప్రతి కుటుంబం దోమల నివారణకు నెలకు రూ.500ల నుండి రూ.1000ల వరకు ఖర్చు చేస్తున్నా.. ఫలితం లేకుండా పోతోందని ఆరోగ్యశాఖతో పాటు, పలు స్వచ్ఛంద సంస్థలు చేసిన అధ్యయనంలో వెల్లడవుతోంది...



జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో దోమల టార్చర్ మొదలైంది.. రాత్రిళ్లు అయితే వీర విజృంభణే.. గుంపులు గుంపులుగా వస్తున్నాయి.. పైగా గత వారం పది రోజులుగా జిల్లాలో దోమల దండయాత్ర మొదలైందని చెప్పవచ్చు.. గతంలో సీజనల్‌గా మాత్రమే కనిపించే దోమలు, ఇప్పుడు సీజన్‌తో సంబంధం లేకుండా వచ్చేస్తున్నాయి.. ఎన్నడూ లేని పరిస్థితుల కారణంగా దోమల విజృంభిస్తున్నాయి.. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా శరవేగంగా వృద్ధి చెందుతున్న దోమలు, ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి.. ఎనాఫిలిస్, కూలెక్స్ వంటి దోమలు పగటి పూట ఇళ్లలోనే మకాం వేసి రాత్రిళ్ల స్వైరవిహారం చేస్తుండడంతో జనాలు వ్యాధుల బారిన పడుతున్నారు..

**దడ పుట్టిస్తున్న దోమలు:**
మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో ఎక్కువగా దోమ కాటువల్లే సంభవిస్తున్నాయి.. వ్యాధి కలిగిన జీవిని దోమ కుట్టి ఆరోగ్యంగా ఉన్న మరో జీవిని కుట్టడం ద్వారా వైరస్ వ్యాప్తి చెందేలా చేస్తాయి.. వీటి ద్వారా మలేరియా, బోధకాలు, చికున్‌గున్యా, డెంగ్యూ, ఎల్లో ఫీవర్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయి.. ప్రస్తుత చలికాలంలో దోమల వల్ల ప్రతి ఇంట్లో జనం జ్వరాల బారిన పడటం అధికమైంది.. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా దగ్గు, జలుబు, విష జ్వరాలు జిల్లాను వణికిస్తున్నాయి.. కేవలం పట్టణాల్లోనే కాదు పల్లెల్లో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది.. గతంలో దోమలు ఆయా కాలం, వాతావరణ పరిస్థితులను బట్టి ఉధృతంగా ఉండేవి.. అయితే ఇటీవల అన్ని...

● వివరాలు 2లో

# చట్టపరంగా న్యాయం

**: ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం :ఎస్పీ విక్రాంత్**



**కర్నూలు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 113 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదులో స్వీకరణలో నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త**
ప్రజా పిర్యాదుల స్వీకరణలో నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి ఘనియా సోమవారంనాడు శ్రీశైలం ఐటిడిఏ కార్యలయంలో పాల్గోన్నారు.ఈ సందర్బంగా చెంచు గిరిజనులు, ప్రజల నుండి వినతులను స్వీకరించడం జరిగింది. తదుపరి కలేక్టర్ మాట్లాడుతూ ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిస్కారించాలని జిల్లా ఆదికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాదాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యత నిచ్చి సానుకూలంగా విధులను నిర్వర్తించాలని చెప్పారు. ప్రభుత్వ సూచనలు క్షణంగా అధ్యయనం చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.రెవిన్యూ సదస్సులు,రీ సర్వే ద్వారా స్వీకరించిన దరఖాస్తు లను ఆషామాషిగా క్లియర్ చేస్తే ఒప్పుకునేది లేదని స్పష్టం చేసారు.వేసవిలో త్రాగునీటి ఎద్దడికి ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవా లని వ్యాక్యనించారు. నియేజకవర్గ అబివృద్ధి కార్యచరణ ప్రణాళిక,కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణాలకు అవసరమైన భూములు గుర్తించాలని సంబందిత అధికారులను కలేక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిస్కారానికి జిల్లా కలేక్టర్, ఉన్నాతాధికారులకు ఆర్జిలు సమర్పించారు.ఈ సమస్యలన్ని వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిస్కారించాలని సంబందిత అధికారులకు ఎండార్స్ చేస్తు కలేక్టర్ ఆదేశాలు జారి చేసారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలేక్టర్ సి.విష్ణుచరణ్, ఆత్మకూరు ఆర్డిఓ నాగజ్యోతి,ఐటిడిఏ ప్రాజెక్టు ఆధికారి వెంకట శివప్రసాద్,ఇతర జిల్లా ఆధికారులు పాల్గోన్నారు.



# ఆన్‌లైన్ బెట్టింగ్ జూదంకు బానిసలవుతున్న.. యువత

- టీ స్టాల్‌లోని కూర్చొని ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తుండడంతో విసిగెత్తిపోతున్న టీ స్టాల్ నిర్వాహకులు
- అప్పులు చేసి ఆన్‌లైన్ జూదమాడి వేలకు వేలు నష్టపోతున్న వైనం
- కొన్ని టీస్టాళ్లల్లో రాత్రి నిర్వహించిన బెట్టింగ్‌లకు ఉదయం లావాదేవీలు సెటిల్‌మెంట్లు
- అవాంఛనీయ ఘటనలు జరగకముందే పోలీసులు స్పందించాలంటున్న స్థానికులు

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు, జూదాలకు యువత బానిసవుతుంది. ఆలూరు పట్టణంలో బళ్లారి -కర్నూలు జాతీయ రహదారి 167 ఇరువైపుల ఉన్న పలు టీ స్టాళ్లల్లో బెట్టింగ్‌లకు, ఆన్‌లైన్ జూదాలకు నిలయంగా మారుతున్నాయి. ఈ టీ స్టాళ్లల్లో సూర్యోదయం మొదలు రాత్రి బాగా పొద్దుపోయే వరకు ముఖ్యంగా కొందరు యువత ఇక్కడ మకాం వేసి సెల్‌ఫోన్లల్లో ఇటీవల కాలం అందుబాటులోకి వచ్చిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లు, రమ్మీ ఇతర ఆన్‌లైన్ జూదాలు, ఆటలు ఆడుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకుంటున్నారు. టీ స్టాళ్లల్లో ఐదు నుంచి పది మంది వరకు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడంతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటైన యువత టీ తాగేందుకు వచ్చి అక్కడే కూర్చొని పొద్దుపోయే వరకు గంటల తరబడి ఆన్‌లైన్ బెట్టింగ్‌ల్లో మునిగితేలడం అక్కడ పరిపాటిగా మారింది. టీస్టాల్ నిర్వాహకులు అన్ని తెలిసినా ఎవరిని ఏమి అనలేక వ్యాపారం పోగొట్టుకోలేక పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రధానంగా పనిపాటలేని యువత టీ స్టాళ్లల్లో కాలక్షేపం చేయడం నిత్యకృతమైంది. కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో కొన్ని చైనా యాప్‌లను నిషేధించిన ఇటీవల కాలంలో వాటికి పేర్లు మార్చి మరికొన్ని యాప్‌లు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, రమ్మీ ఇతరేతర జూదాల యాప్‌లు అందుబాటులోకి రావడంతో యువత వాటికి బానిసలై ఇంట్లో తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తెలియకుండా వేలకు వేలు అప్పుచేసి ఆడడం, డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతూ వస్తుంది. స్నేహితులతో కలిసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది రూపాయలు కోల్పోయిన యువతకు అప్పులు ఇచ్చిన వారు వారి తల్లిదండ్రులు తెలుపడంతో అప్పుల్లో సగం చెల్లిస్తూ ఈసారి అప్పు ఇవ్వదని సూచిస్తున్నారు. ఇలాంటి బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని యువత తల్లిదండ్రులు కోరుతున్నారు. టీ స్టాళ్ల వద్ద ఆన్‌లైన్ బెట్టింగ్‌ల కారణంగా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులు స్పష్టం కనిపిస్తున్నాయి. **ఈ విషయమై ప్రభాతవార్త ఎస్ఐ దిలీప్ కుమార్‌ను వివరణ కోరగా..** అలాంటివి నా దృష్టికి రాలేదని ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడే చదువుకునే యువతను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడే ఇతరుల పై కేసు నమోదుచేస్తామని ఆయన హెచ్చరించారు.



# సిఎంఓ నుండి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**: పిజిఆర్ఎస్ అర్జీలను చూడడంలో జాప్యం ఉండకూడదు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 17, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 12, డిఎస్ఓకు సంబంధించి 2, జిల్లా పురావస్తు అధికారి, కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పౌర సరఫరాల అధికారి, హౌసింగ్ పిడి, వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి లాగిన్ లను ఓపెన్ చేసి దరఖాస్తులను చూడడం లో జాప్యం చేసిన అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పటికప్పుడు లాగిన్ ను ఓపెన్ చేసి అర్జీలను చూడడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు..డిఎస్డిఓ, సి.బెలగల్ తహశీల్దార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్, ఆలూరు, ఆస్పరి ఎంపిడిఓల లాగిన్ లలో వచ్చిన దరఖాస్తులను ఇంకా ఓపెన్ చేసి చూడలేదని, వెంటనే లాగిన్ లను ఓపెన్ చేసి చూసి అర్జీలను పరిష్కారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకు.. ఆతిథ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కాలాల్లోనూ, అన్ని వేళల్లోనూ దోమలు ఉంటున్నాయి..

**దోమల ఆవాసాలుగా ఖాళీ స్థలాలు:** పారిశుద్ధ్యంపై మునిసిపాలిటిలు, పంచాయతీల నిర్లక్ష్యం దోమల ఉధృతి పెరగడానికి కారణమవుతోంది.. ముఖ్యంగా ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంటున్న నీరు, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం, ఫాగింగ్, స్ప్రేయింగ్ సరిగా చేయక పోవడం వల్ల దోమలు ఎక్కువగా పెరుగుతున్నాయి.. దోమల నివారణకు మలాథియాన్ స్ప్రేయింగ్ క్రమంగా చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.. అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రజలు మస్కిటో కాయిల్స్, రిపెల్లెంట్స్ వంటి వాటిని ఉపయోగిస్తున్నారు.. దీని వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు ఒక వైపు చెబుతున్నా తప్పని పరిస్థితి ఏర్పడుతోంది.. దోమలను శాశ్వతంగా వదిలించుకోవడం అంత సులభం కాకపోవడంతో తాత్కాలిక ఉపశమనానికి పెట్టే ఖర్చు తెలియకుండానే వేలకు చేరిపోతోంది.. అటు దోమలు సైతం ప్రజలు చేస్తున్న నివారణ చర్యలను ధీటుగానే ఎదుర్కొంటున్నాయి.. దోమల నివారణకు మునిసిపాటిలు, నగరు పంచాయతీ, గ్రామ పంచాయతీ సంస్థలు చేసే ఫాగింగ్ ఓ పథకం ప్రకారం లేకపోవడంతో వాటి విజృంభన మరింత పెరిగింది.. ఇందుకు ప్రజలు కాయిల్స్ ప్రయోగించడం, అవి పనిచేయకపోవడంతో లిక్విడ్, మస్కిటోబ్యాట్స్ వాడకం పెంచారు.. ఇలా ఒక్కో కుటుంబం దోమల బెడద నుంచి తప్పించుకునేందుకు ప్రతి నెల డబ్బులు ఖర్చు పెడుతున్నారు..

**దోమ జీవిత కాలం 20 నుంచి 30 రోజులు:** దోమల జీవితకాలం చాలా తక్కువే.. ఓ దోమ 20 నుంచి నెల రోజుల వరకే బతుకుతుంది.. కానీ ఒకే సమయంలో వేల సంఖ్యలో గుడ్లుపెడుతుంది.. వాటి నుంచి పిల్ల దోమలు బయటకు రావడానికి 7 రోజుల పడుతుంది.. ఆ లోపు యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తేనే దోమల ఉత్పత్తిని నివారించ గలం.. కానీ సరైన సమయానికి మందులు చల్ల కపోవడంతో దోమలు వీరవిహారం చేస్తు న్నాయి.. పంచాయతీ పాలక సంస్థలు దోమల నియంత్రణ చర్యలు సక్రమంగా తీసుకోవడం లేదని విమర్శలు న్నాయి.. ముఖ్యంగా యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ వంటివి విఫలం అవుతున్నాయని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి..

**దోమపోటు..నిద్రలేని రాత్రిళ్లు:** శివారు ప్రాంతాలనుంచి అన్ని ప్రాంతాల వరకు అన్ని చోట్లా దోమలు విజృంభిస్తున్న పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. దోమపోటుతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.. అయితే ప్రభుత్వ విభాగాలతో పాటు, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తేనే దోమల నివారణ సాధ్యమవుతుంది.. డ్రైనేజీ కాలువలు, నీటి పంపులు, ఇంటి పరిసరాల్లో టైర్లు, పూల కుండీలు, పాల బకెట్లు ఖాళీ స్థలాల్లో కొబ్బరి బోండాల్లో ఉండే నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడితే దోమల నివారణ సగం పూర్తయినట్లే అని వైద్యులు, పంచాయతీ అధికారులు సూచిస్తున్నారు..

## వికలాంగుడిని దూషించిన మున్సిపల్ అధికారి

**నంద్యాల, పిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి**



వికలాంగుడంటేనే అన్న సక్రమంగా ఉన్నావారు మానవతా దుర ృదముతో చూడాలని చాలా మంది కోరుకుంటారు కాని ఇక్కడ ఒక వికలాంగుడిని ఏకంగా మున్సు పల్ ఇంజనీరింగు సెక్షన్‌లో ఉన్న ఉన్నతాదికారి పత్రికల్లో వ్రాయకూడని బాషలతో దుర్బాషలాడిన వైనము నంద్యాల మున్సు పల్ కార్యాలయంల ఇంజనీరింగు సెక్షన్‌లో చోటు చేసుకుంది. నంద్యాల మున్సు పల్ కార్యాలయం అంటే ఒక విదమైన బావన కులుగుతుంది. అక్కడ ఏ సెక్షన్‌లో చూసి కూడా ఏముంది గర్వకారణము అనే రీతిలో నిత్యము పత్రికల్లో ఎక్కుతుంటారు అందులో బాగంగా ఇంజనీరింగు సెక్షన్‌లో పని చేస్తున్న వికలాంగుడని సక్రమంగా పని చేయడము లేదని దూషించడము ఎంత వరకుసమంజసము. ఇక్కడ ప్రజలన్న కార్గిల్ వీరులన్నా సిబ్బంది అన్నా అదికారులుకు లేక్కలేకుండా పోయింది. డబ్బులే పరమానిదిగా పని చేస్తున్నారు. ప్రజలనే కాదు ఏకంగా వారి దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని సైతము వదలి పట్టము లేదు. 20వేలు ఇస్తే ఇక్కడుంటావు లేకుండా వెలుగోడుకు బదలి చేస్తానని అదికారి వికలాంగుడిని వేదిస్తున్నట్లు సమాచారముఅలాగే మీదని చూడకుండా కూడా అవహేళన చేసినట్లు సమాచారము మున్సు పల్‌లో కోలా నాగరాజు అనే వికలాంగుడు వాటర్ వర్క్సులో పనిచేస్తున్నాడు. అయితే ఇతను పుట్టుకతో వికలాంగుడు కాదు అలాగే వికలాంగుల కోటలో వచ్చిన జాబ్ కాదు. రోడ్డు ప్రమాదములో అతనికి ఇలా జరిగింది. ఇలాంటి వ్యక్తులను దూషించడము డబ్బులు డిమాండు చేయడమంటే ఎలా ఉంటుందో దేవుడికే తెలియాలి?

## అంగన్వాడీ కేంద్రంలో నులిపురుగుల జాతీయ దినోత్సవం



**అస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్స వం కార్యక్రమంలో భాగంగా ఎం.పి.డి.ఓ.గీతావాణి, ఐసిడిఎస్ సిడిపిఓ మద్దమ్మ పిల్లలకు ఆల్బెండల్‌జోల్ మాత్రలను వేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు అంగన్వాడీ సెంటర్లఓ పిల్లలకు పౌష్టికాహారం, పాలు,గుడ్లు,సక్రమంగా అంధించాలని ప్రాధాన్యంగా చిన్నారులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని దీనిపై తల్లిదండ్రులకు అవగామాన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివలింగమ్మ, ఎఎన్ఎం రాధ, ఎంఎల్‌పిహెచ్ ముంతాజ్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్శిటి ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

క్లస్టర్ యూనివర్శిటి ఆధ్వర్యంలో కెవిఆర్ మహిళా కళాశాల కర్నూలు నందు ఈనెల 12న ఉదయం 10 గంటలకు జవహర్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో ఐఎల్ఎం సంస్థ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఏదైనా డిగ్రీ, పిజి ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు. అసక్తిగల గల విద్యార్థులు ఈనెల 12న రెండు పాస్పోర్ట్‌సైజు ఫోటోలు, రెస్యూమ్ తీసుకొని హాజరుకావలెను. కెవిఆర్ మహిళా కళాశాలలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్ నందు పాల్గొనాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్, జెకెసి కో-ఆర్డినేటర్ డా.ఎస్ ఎం బాష, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఎస్‌జి బాష తెలిపారు.

## రాష్ట్ర వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షుడుగా రియాజ్‌బాషా

**పత్తికొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** ఈ నెల 9న విజయవాడలో ఏపి ఎన్జీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర విస్తరణాధికారుల సంఘానికి కర్నూలు జిల్లా తరుపున కార్యనిర్వాహక మండలి సభ్యుడుగా పత్తికొండ మండల విస్తరణాధికారి రియాజ్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందుకు గాను పత్తికొండ డివిజన్ సంయుక్త సంచాలకులు ఏడిఏ మోహన్,విజయ్‌కుమార్,ఏఓ వెంకటరాముడు, తోటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**బనగానపల్లె, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత సూచించారు. ఈ మేరకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ యూనిట్ నోడల్ ఆఫీసర్ ఏ.కౌసల్యదేవి పర్యవేక్షణలో డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ పోస్టర్ అండ్ ఎస్సే రైటింగ్ కాంపిటిషన్ విద్యార్థులకు సోమవారం నిర్వహించారు.



విద్యార్థులను రెండు భాగాలుగా విభజించి పోటీ నిర్వహించడం జరిగింది. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ లలిత బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల యొక్క పోటీతత్వాన్ని, ప్రతిభను గురించి అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలల గర్జన సభకు తరలిరండి



**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్నటువంటి అన్నిగ్రామాల్లో ఉన్న మాల సోదరి సోదరులు ఈనెల 23న కర్నూలు జిల్లాలో జరగబోయే మాలల యుద్ధ గర్జన సభను జయప్రదం చేయాలని ఉయ్యాలవాడ మండల మాల మహానాడు నాయకులు కోగిల ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బాబాసాహేబ్ అంబేద్కర్ పేరు భీంరావు రామోజీ అంబేద్కర్ అంటారు. అంబేద్కర్ చిన్నతనం నుంచే మాలలకు జరిగే అవమానాలు, అంటరానితనంపై తిరుగుబాటు చేసేవారన్నారు. జై జై భీం అనే కేవలం పలకరింపు పదం కాదు అది అంబేద్కర్ ఉద్యమ నినాదంగా మారింది. అంబేద్కర్ వెంట ఉద్యమంలో ఉన్న కార్యకర్తలు ఈపదాన్ని ఉద్యమానికి జీవనాడిగా భావిస్తారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు దశిమి ప్రసాద్, జిల్లా వైస్‌ప్రసిడెంట్ సాత్రి రాజు, జిల్లా వైస్ ప్రసిడెంట్ జి రవి, కపిరా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**



ప్రజల సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని కొలిమిగుండ్ల తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, మండల సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులతో తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి, ఎంపిడివో ప్రసాదరెడ్డిలు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సచివాలయాలకు, భూ సమస్యల పరిష్కారం కోసం కారా ్యలయాలకు వచ్చే ప్రజల సమస్యలను పరిశీలించి వాటికి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పై నిర్లక్ష్యం వహించవద్దని పరిష్కారంకాని సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రసాదరెడ్డి, నారాయణరెడ్డి, గూడుభై, సుబ్బరాయుడు, సర్వేయర్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవర ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్**



**మంత్రాలయం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఈనెల 18,19వ తారీఖులలో జరిగే దేవర ఉత ్సవాలను గ్రామ ప్రజలు అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మాధవరం పోలిస్ స్టేషన్‌లో గ్రామ పెద్దలకు,ప్రజలకు ప్రత్యేక అవగాహన సమావే:శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచ ్చమర్రి గ్రామం అంటేనే జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కావున గ్రామంలోని అన్నికులాలు,మతాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి దేవర ఉత ్సవాలను జరుపుకోవాలని సూచించారు. గతంలో గుర్తు తెలియని మహిళశవం గ్రామ సమీపంలో లభ్యమైనట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ఓవ్యక్తి ఇంటిలో పెద్దమొత్తంలో చోరీ జరిగిన సంఘటన గ్రామ ప్రజలకు అందరికీ తెలుసన్నారు. కావున గ్రామ ప్రజలు అందరూ కలిసి గ్రామంలో సిసికెమెరాలు తప్పకుండా అమర్చుకోవాలన్నారు. దేవర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నా రు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరేష్,గురుమూర్తి పోలిస్ సిబ్బంది వీరాంజి,రామకృష్ణ, ఎం.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలోని బళ్లారి రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి బళ్లారి రోడ్డులో గల సబ్‌స్టేషన్ వద్ద సుమారు 55 సంవత ్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొనిందన్నారు. సోమవారం తెల్లవారుజామున సదరు బాధితుడిని స్థానిక ఆసుపత్రిలో చికిత్స నిమిత ్తం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడి భౌతికకాయాన్ని ఆలూరు ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో ఉంచినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఆలూరు సీఐ వెంకటచలపతి 9121101157, ఎస్ఐ దిలీప్ కుమార్ 9121101158 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## అంగరంగవైభవంగా బసవేశ్వరస్వామి ప్రధమ వార్షికోత్సవం



**శిరివెళ్ల , ఫి బ్రవరి 10, ప్రభాతవార్త:** బసవేశ్వరస్వామి ప్రధమ వార్షికోత ్సవ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు ఆహ్వానం మేరకు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్పటిక లింగంకు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్‌రాం దంపతులు, భూమా విఖ్యాత్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు, మాజీ జడ్పీటిసి యామ గుర్రప్ప పాల్గొన్నారు.

## గుండె వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఇంజెక్షన్



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** గుండె వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులకు అత్యవసర సమయంలో ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయని ఆలూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు వాసీద్ తెలిపారు. సోమవారం స్థానిక ఆసుపత్రిలో గుండె వ్యాధులు, లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఛాతి నొప్పిగా అనిపిస్తే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో స్టెమ్ వేసిన గుండెలకు భరోసా పథకం ద్వారా అన్ని రకాల మందులు సరఫరా చేస్తుందన్నారు. అలాగే ఎవరికైనా ఛాతీ కింద నొప్పి, కడుపులో మంట ఉంటే గ్యాస్ట్రిక్ సమస్య అని నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి వచ్చి వైద్యుడికి చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల డాక్టర్ వీరేష్, గైనకాలజిస్ట్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతపై క్రీడో స్కూల్ విద్యార్థినిలకు అవగాహన సదస్సు

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



కరూ ్నలు జిల్లా కర్నూలు మండలం తాండ్రపాడు గ్రామంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో క్రీడో స్కూల్ విద్యార్థినిలకు 36వ జాతీయ రహదారి భద్రత మాసోత ్సవ కార్యక్రమాలు 25వ రోజు కొనసాగుతున్నాయి. డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్ శాంత కుమారి అదేశాల మేరకు నిర్వహించారు. క్రేడో స్కూల్ 8,9,10 తరగతి విద్యార్థినిలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ బసు ్స డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులు, విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. స్కూల్ పిల్లల బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. విద్యార్థులు ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి ఇంటికి తీసుకెళ్లడానికి మరియు భద్రత గురించి బస్సు ఎక్కునప్పుడు, దిగునప్పుడు ఎలా ఎక్కాలి, ఎలా దిగాలి సూచనలు తెలియజేశారు. ఈసందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీ ంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత ్సవాల్లో భాగంగా విద్యార్థులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంపూర్ణ అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కే రవీంద్రకుమార్, ఎంబి సుధాకర్‌రెడ్డి, నాగరాజు నాయక్, అసిస్ె ్టంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు వి బాబు కిశోర్, గణేష్‌బాబు, ట్రాన్స్‌పోర్టు హెడ్‌కానిస్టేబుళ్లు చలపతి, విజయభాస్కర్, హోంగార్డులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట



**నందికొట్కూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** పట్టణంలోని పగిడ్యాల, కొణిదేల క్రాస్ రోడ్డు వద్ద అశేష భక్తజనుల మధ్య వేదపండితుల మంత్రోచ్ఛరణలతో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం 11 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి పాల్గొని వినాయకునికి, శ్రీఅభయాంజ నేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహాదాత కిరణ్‌కుమార్, టిడిపి కన్వీనర్ కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి,టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ



**దేవనకొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవర్త :** నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేసినట్లు దేవనకొండ మెడికల్ ఆఫీసర్ విజయభాస్కర్ తెలిపారు. సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్బంగా దేవనకొండలోని కెజీబివి పాఠశాల నందు 19స॥లలోపు పిల్లలందరికి స్కూల్ నందు మరియు బడి బయట ఉన్న పిల్లలందరికి ఉచిత భోజనం తర్వాత టాబ్లెట్లు అందచేసినట్లు తెలిపారు. కెజీబివి పిల్లలకు నులిపురుగుల గురించి అవగాహన కల్పిస్తూ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి,జయలక్ష్మి,శ్రీధర్,సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, ఏఎన్ఎంలు,ఎంఎల్‌హెచ్‌పి,ఆశాలు,స్థానిక హెడ్మాస్టర్,సిబ్బంది,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## చిన్నారి హృదాయానికి రంధ్రం

**- వైద్య ఖర్చు రూ.8లక్షలు**

**: దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న చిన్నారి తల్లిదండ్రులు**



**ఆత్మకూరు, ఫి బ్రవరి10, ప్ర భాత వార్త:** పేదరికంలో నలుగుతున్న ప్రతి ఒక్కరికి కష్టాలు తప్పడం లేదు. మరి కొందరికి పిల్లలు లేక దేవుళ్లను మొక్కుతూ వైద్యులను దేవుళ్లుగా పూజిస్తూ లక్షలు ఖర్చు చేసుకుంటున్నారు. పిల్లలు ఉన్న కొందరికి దేవుడు శాపం పెట్టాడా అగ్ని పరీక్ష పెట్టాడా అనే విషయం తెలియడం లేదు. 11 నెలల పసి హృదయానికి రంధ్రం పడడంతో ఆ చిన్నారి గుండెకు ఆఫరేషన్ చేసేందుకు రూ.8లక్షలకు పైగా ఖర్చు అవుతుందనే విషయాని నిరుపేద కుటుంబానికి చెందిన నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో నివాసం ఉంటున్న బోయ రాజేశ్వరి, బోయ శ్రీనివాసులు జన్మిచ్చిన మూడవ కుమారుడు 11 నెలలు నిండకు ముందే గుండెకు రంధ్రం ఏర్పడడంతో గత మూడు నెలల నుంచి వైద్యశాలల చుట్టు తిరుగుతునే ఉన్నారు. ఒకవైపు పసి ప్రాణం కాపాడుకునేందుకు తల్లిదండ్రుల పాట్లు చూస్తుంటే కన్నీళ్లు మిగిలాయి. మరోవైపు పేదరికంలో ఉంటూ జన్మనిచ్చిన కొడుకును కాపాడుకోవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. నల్లమలో అటవీ ప్రాంతానికి అతి సమీపంలో నివాసం ఉంటున్న ఈ వాల్మికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిచే నాదుడే కరువైయారని చెప్పవచ్చు. ప్రస్తుతం మరో పది రోజులో ఈ చిన్నారని సరైన సమయంలో గుండెకు ఆపరేషన్ చేయకపోతే ప్రాణాలకు ప్రమాదమని వైద్యులు తెల్చిచెప్పడంతో దాతలు ఎవరైన సహాయం చేస్తారా అంటూ ఉరురా తిరుగుతూ ఎదురు చూస్తున్నారు. ఈ పసి హృదయానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి చిన్నారి ప్రాణం కాపాడిన వారు అవుతారని తల్లిదండ్రులు వాపోతున్నారు. దాతలు సహాయం చేయదలచిన స్టేట్ బ్యాంకు అకౌంట్ 38127450944, ఫోన్‌పే నెంబరు 8500875267 దాతలు ఆర్థిక సహాయం అందించి పసి ప్రాణాని నిలబెట్టాలని పత్రిక ముఖంగా తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి



**శిరివెళ్ల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** శిరివెళ్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గౌస్ మెహిద్దిన్ కుమారుడు అస్లాం బాషా గత కొద్దిరోజుల కిందట బైక్ యాక్సిండెంట్‌లో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి గౌస్ మెహిద్దిన్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి టిడిపి ప్రభుత్వం మీకు ఎల్లవేళల అండగా ఉంటుందని టిడిపి సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కొత్తపేట జిక్రియా, ఉల్లి సుబ్బయ్య, బిసి చిదా నాయకులు భరోసా ఇవ్వడం జరిగింది.

## కల్వటాల కోటపాడు గ్రామాల్లో రామ్‌కో ఆధ్వర్యంలో టాయిలెట్స్ ప్రారంభం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల, కోటపాడు గ్రామాల్లో సోమవారం రామ్‌కో సిమెంట్ యాజమాన ్యం ఆధ్వర్యంలో మొదటి విడతలో 50 టాయిలెట్స్‌ను నిరి ్మంచారు. ఈ టాయిలెట్స్‌కు రూ.25లక్షలు ఖర్చు చేశారు. ఒక్కొక్క టాయిలెట్ నిర్మాణానికి రూ.50వేలు వెచ్చించారు. వీటిని రామ్‌కో సిమెంట్ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు మరియు అడ్మిన్ హెడ్ రామరాజు, కల్వటాల గ్రామ సర్పంచ్ సుమలతల ఆధ్వర్యంలో టాయిలెట్లను ప్రారంభించి రెండు గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ టాయిలెట్లను సద్వినియోగం చేసుకోవాలని అలాగే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్వటాల టీడీపీ నాయకుడు కృష్ణరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో చిన్నారులకు అల్బెండజాల్ మాత్రలు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వం సంధర్భంగా పట్టణంలోని 25వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నందికొట్కూరు ప్రాజెక్టు సిడిపిఓ కోటేశ్వరీ చిన్నారులకు అల్బెండజాల్ మాత్రలను వేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతు నులిపురుగులు మాత్రలు 1-19 ఏళ్ళ మధ్య గల వయసస్సులో వేయాలని, అపరిశుభ్రత, కలుషిత ఆహారం వలన నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయని, కావున తల్లిదండ్రులు, అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు చిన్నారులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ గాయత్రి, సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, ఎఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## కోల్స్ ఆనందాపురం గ్రామంలో నూతన పైపులైన్లు కొళాయి కనెక్షన్లు

**-మహిళల మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ -వసతులు కల్పించిన సర ్పంచ్**



**పాములపాడు (రూరల్) ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పాములపాడు మండలం జూటూరు గ్రామ పంచాయితీ మజరా గ్రామం అయిన కోల్స్ ఆనందాపురం గ్రామంలో నాయిని సావిత్రమ్మ ఆధ్వర్యంలో తాగునీటి సమస ్య తలెత్తకుండా రానున్న వేసవి దృష్ట్యా నూతనంగా పైప్ లైన్ నిర్మించి కొళాయిలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మహిళలకు ఇదివరకున్న మరుగుదొడ్డికి మరమ్మత్తులు చేయించి పెయింట్లు వేసి నీటి సౌకర్యం కలి ్పంచి రన్నింగ్ వాటర్ ఏర్పాటుచేశారు. ఈసందర్బంగా నాయిని మద్దిలేటి, నాయిని ఉపేంద్రలు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈసందర్బంగా గ్రామస్థులు సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కుటుంబ జీవనానికి కౌలు రైతు...!

**: మామిడిపంట సాగులో ముందుకు వెళ్తున్న వార్డు కౌన్సిలరు**



**ఆత్మకూరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** యువతరానికి ఆదర్శంగా నిలచి కుటుంబ జీవనానికి కౌలు రైతుగా మారి మామిడిపంట సాగులో దిట్టగా మారిన ఆత్మకూరు పట్టణానికి చెందిన 8వ వార్డు కౌన్సిలరు మిట్టకందాల మహ్బెతుల్లా రాజకీయ ప్రస్తానంపై ప్రత్యేక కథనం.. ప్రజా సమస్యలపై రాజకీయంగా అంచలం చలుగా ఎదిగి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో వార్డులో ప్రజా అభిమానం పొంది నిరంతరం ప్రజా సేవకుడిగా ఉంటూ వార్డు ప్రజలే తమకు దేవుళ్లుగా బావించి రాజకీయంగా అన్ని విదాలుగా వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సేవకుడిగా ముందుకు వెళ్తూ నేటి గతకొన్ని సంవత్సరాల నుంచి వార్డులో రాజకీయంగా అన్ని విదాలుగా తనదైన శైలిలో చక్రం తిపుతూ ప్రజా అభిమానం పొంది శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో నేడు అన్ని రంగాలలో ముందుకు వెళ్తూ కౌలు రైతుగా పొలం సాగు చేస్తూ కుటుంబం కోసం 3 ఎకరాల మామిడి పంట కౌలు రైతుగా ఉంటూ ప్రతి రోజు పర్యావరణ ప్రేమికుడుగా కురుకుంద గ్రామ సమీపంలోని మామిడి తోటలో తనకు నచ్చిన విదంగా మొక్కలను పెంపకం చేసి మంచి మామిడి కాయాలు కాసే విదంగా ఆదాయంతో పాటు పంటలో మంచి దిగుబడి వచ్చే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోని శివరాత్రికి శివలింగం అంతా మామిడి కాయాల పిందెలు చెట్టునిండా ఉండడంతో కౌలు రైతుగా మొదటి సారి మామిడిసాగులో అధిక లాబాలు వస్తాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని మామిడి చెట్లు పూతతో నిండి ఉండడంతో తాము ఆశించిన దానికన్న అధికంగా ప్రతి ఫలం లబిస్తుందనే ఆశయంతో కౌలు రైతుగా మామిడి పంటసాగు చేస్తున్నానని వివరించారు. కౌలు రైతు, రాజకీయాలలో ప్రజా శ్రేయోస్సు కోసం పాటు పడుతూ ఎప్పటికప్పుడు రాజకీయంగా అన్ని విదాలుగా ఉంటూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో వార్డులో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపేట్ట విదంగా తనదైన శైలిలో ముందుకు వెళ్తాండడం విశేషం.



# ఆధ్యాత్మికంతోనే మానవ జీవితం పావనం..!

- భక్తి శ్రద్ధలతో శ్రీ సిద్దారుఢా స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు..



**కోసిగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

పాప పంకిలమైన ఈ విశ్వంలో మానవ జీవితం ఆధ్యాత్మికతతోనే పావనం అవుతుందని, దీనిని ప్రతి ఒక్కరు గుర్తించి నడుచుకుంటే జీవితం ధన్యమవుతుందని, పరమపూజ్య గురువులైన నిజానంద మహా స్వాములు అన్నారు. సోమవారం రాత్రి కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో ఉన్న శ్రీ సిద్దారుఢా స్వామి దేవాలయంలో తొమ్మిదవ వార్షికోత్సవపు ఆధ్యాత్మిక ప్రసంగాలు, సకల పూజలను నిర్వహించారు..ముందుగా స్వామిజీచే ధ్యాన స్థూపంతో పాటు, జ్యోతిని ప్రజ్వాలింప చేసారు.. ఈ సందర్భంగా పాల్గొన్న స్వామిజీలు ప్రసంగిస్తు నిత్యం దైవ నామస్మరణతోనే ఆ రోజును ప్రారంభించాలని, ఏ పని చేసినా దేవుడిని తలుచుకోవాలన్నారు. ముఖ్యంగా ఈనాటి తరానికి ముందుగా ఉండే పెద్దలైన వారు ఈ విషయంలో మార్గదర్శులుగా ఉండాలన్నారు. పిల్లలు అనుసరించేలా సత్య మార్గంను తమ చర్యల ద్వారా చూపించాలన్నారు. ముందు తరాల వారికి ఈ చర్యలు శుభసూచికంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు. దేవుడు ప్రతి మనిషిలో ఉంటాడని, కానీ మనిషి విధానం బట్టి దేవుడిని గుర్తించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు దైవ ధ్యానంలో ఉండాలని, మతాలన్నీ సర్వ ధర్మాన్ని చూచిస్తాయన్నారు..పాప కార్యాలను వీడి నిత్యం దైవ స్మరణ చేసి తమ భక్తిని చాటుకోవాలన్నారు.. అంతేకాక అన్ని మతాల్లో పూజలు, ధ్యానం ఒక్కటేనని వివరణ ఇచ్చారు...ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అరుడాజ్యోతి శాంతాశ్రమం ఉత్తరాదికారి శ్రీ అభినవ సిద్ధారుధ మహా స్వాములు, శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి, కోసిగి భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- మంత్రాలయం సిఐ రామాంజులు

**మంత్రాలయం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**



రోడ్డుపై ప్రయాణి ంచే ప్రయాణికులందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు అన్నారు.సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.కారు డ్రైవింగ్ చేసేవారు సీట్‌బెల్ట్ ధరించాలన్నారు.మైనర్లకు వాహనాలను నడపడానికిఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దన్నారు. మంత్రాలయం పుణ్యక్షేత్రానికి విచ్చేసే భక్తులకు ఇబ్బ ందులు కలుగకుండా ట్రాఫిక్ నియమ,నిబంధలను పాటించాలని కోరారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాత విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు కృష్ణజిల్లా వాస్తవ్యులు జి.ఏడుకొండలు అనుదాత రూ.1,01,116/-ల విరాళమును సోమవారంనాడు ఏఈఓ స్వాములుకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## భగవత్ వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**జూపాడుబంగ్లా,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో వాల్మీకి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో భగవత్ వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి ప్రముఖ పండితుల వేద మంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా పూజ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ జక్కుల శ్రీనివాసరావు మాట్లాడుతు మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సనాతన ధర్మానికి మార్గదర్శకంగా నిలిచిందని,వారి సేవలను స్మరించేందుకు ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం గొప్ప విషయమన్నారు. భవిషత్తులో ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు, దాతలు,భక్తులు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిక్కిలి శ్రీనివాసులు, గుర్రంబండి శ్రీనువాసులు, మండ్ల మల్లికార్జున,నల్లబోతుల వెంకటసుబ్బయ్య, నల్లబోతుల మద్దిలేటి, నందికొట్కూరు నియోజకవర్గం వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుజ్జుల గౌరీశ్వరనాయుడు, వాల్మీకి సంఘం కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుజ్జుల పూర్ణప్రకాష్ నాయుడు,నంద్యాల జిల్లా కార్యదర్శి మీనిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోరాయించిన సర్వర్‌కు అధికారుల చొరవతో మోక్షం



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంలో సోమవారం గంటన్నర పాటు వెబ్‌సైట్ సర్వర్ మోరాయించింది. దీంతో పన్ను చెల్లింపుదారులు క్యూలో నిరీక్షించారు. ఈవిషయాన్ని మేనేజర్ చిన్నరాముడు తెలుసుకొని అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రాష్ట్ర పురపాలకశాఖ టెక్నికల్ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కరించారు. అనంతరం పన్ను చెల్లింపుదారులకు మేనేజర్ సముదాయించారు.

## నెల్లిబండ రైతుసేవా కేంద్రాన్ని సందర్శించిన ఏడిఎ

**దేవనకొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవర్త**



మండల పరిధిలోని నెల్లిబండ గ్రామంలో రైతుసేవా కేంద్రాన్ని ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్,ఏఒ సురేష్‌బాబులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఏపిఎఫ్‌ఆర్ రైతు యొక్క ఐడి కొరకు ఆర్‌ఎస్‌కెలో ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే మండలంలో దాదాపు 23వేల మంది రైతులు ఉన్నారని ఈ నెలాఖరులోపు ప్రతిఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ రాజశేఖర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీలకు ఆహారం పంపిణి

**పత్తికొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో స్కానింగ్ ఇతర పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీ స్త్రీలకు నియోజకవర్గం ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పౌష్టికాహారం పంపిణి చేశారు. పట్టణానికి ప్రభుత్వ ఆస్పత్రి దూరంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు హోటళ్ళు అందుబాటులో లేక పోవడంతో వారు ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే ఏర్పాటు చేశారని నాయకులు తెలిపారు. దాదాపు 300 మందికి ఆహారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు రోగులు మరియు భంధువులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.కల్పన, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, టిడిపి ఆఫీస్ ఇన్‌చార్జ్ హరినాథ్, సురేంద్ర, తిక్క రమేష్, చిన్నా,బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం ఎస్ఐను సన్మానించిన నాయకులు

**మంత్రాలయం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్‌ను మంత్రాలయం టిడిపి నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు.టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు వరదరాజుల ఆధ్వర్యంలో ఎస్‌ను దుశ్శాలువా,పూలమాల వేసి సత్కరించారు.అనంతరం మంత్రాలయం శాంతిభద్రతలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఎస్ఎంసి ఛైర్మెన్ నతానియేలు నాయకులు డిసి తిమ్మప్ప,రాఘవేంద్ర,నరసింహులు,గుడిసె రాజన్న జనసేన నాయకులు యేసేపు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనతోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు..

**కోసిగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



పిల్లల ఉజ్వల భవిష్యత్తును కాపాడడం కోసం నులి పురుగులను సమూలంగా నిర్మూలించాలని డాక్టర్ రాజ కిరీటి అన్నారు. నులి పురుగుల నివారణ దినం సందర్భంగా సోమవారం మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ అల్బెండజోల్ మాత్రలను భోజనం చేసిన తరువాత చప్పరించి మింగిన వెంటనే కొద్దిగా మంచినీరు త్రాగాలన్నారు. అంతేకాక మాత్ర వేసుకోవడానికి ముందు చేతులు సబ్బు నీటితో కడుక్కోవాలన్నారు. పిల్లలను సమీపంలోని అంగన్‌వాడి కేంద్రానికి లేదా పాఠశాలకు తీసుకెళ్లాలని అక్కడ నులిపురుగుల నిర్మూలన మాత్రలను ఉచితంగా అందిస్తారన్నారు. మండలంలో మొత్తం 19782 మంది పిల్లలున్నారని, వీరందరికి నులిపురుగుల మాత్రలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ ఎల్లప్ప, ఎంఎల్‌హెచ్‌పి ఉదయ్, సూపర్‌వైజర్ రాము, ఎఎన్ఎం సుజాత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్

- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు, పూజారులు

**కౌతాళం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త;**



మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన ఉరుకుంద ఈరన్నస్వామి వారిని సోమవారం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్ దర్శించుకు న్నారు. దేవస్థానం ఈఓ, పూజారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌కు శాలువా, పూలమాలలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముమ్మందు స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం జనసేన నాయకులు రామాంజనేయులు, పెద్దకడబూరు మండల జనసేన నాయకులు గణేష్, రాజు, అబ్దుల్, ఖాదర్, ఈరన్న, రాంప్రసాద్, ఆలంబాషా, సాయిబన్న, రామంజి, హుసేని, మహమ్మద్, టీడీపీ యువ నాయకులు ఎరిగేరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవాయలంలో కళ్యాణమండపం ప్రారంభించిన పీఠాధిపతులు

**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



పట్టణంలోని గాయత్రీ దేవాలయంలో సోమవారం దివ్యక్షేత్ర హరిహరపురం శ్రీ అదిశంకరాచార్య శారద లక్ష్మీనరసింహ పీఠాధిపతులు పరమ పూజ శ్రీమద్ జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి కళ్యాణ మండపం ప్రారంభించారు. అనంతరం స్వామివారు పగిద్యాల రహదారిలో భారీ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ప్రభాకర్ రావు, చిత్తూరు సురేష్‌కుమార్, గాయత్రీ దేవాలయ కమిటీ సభ్యులు, భక్తజనులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రల పంపిణి

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శరీన్ నగర్‌లో ఎంపీపీ/ ఎంపీయూపీ, ఉర్దూ పాఠశాలల్లోని 131 మంది విద్యార్థులకు అలెబ్ండజోల్ మాత్రలు వేయడం జరిగిందని కల్లూరు ఎంపీడిఓ జి నాగ శేషాచలరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల దినోత్సవాన్ని పురష్కరించుకొని శరీన్ నగర్‌లో ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. అలెబ్ండజోల్ మాత్రలు వేయించుకొని మిగతా పిల్లలకు ఈనెల 17న మళ్లి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

- ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త;**



దుకాణాల యజమానులు, ఆసుపత్రుల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలోని ఎస్‌కేడీ నాలుగో రోడ్డులో ఉన్న అపోలో డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను సీఐ సందర్శించారు. అక్కడ ఎలాంటి సీసీ కెమెరాలు లేకపోవడంతో మేనేజర్ సుధాకర్‌ను పిలిచి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బయట రోడ్డుకి ఇరువైపులా, ఎదురుగా ఉండేవిధంగా మూడు సీసీ కెమెరాలను పెట్టుకోవాలని సూచించారు. త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల నిఘా తప్పనిసరిగా అవసరమన్నారు. పట్టణంలోని ప్రతి నర్సింగ్ హోమ్‌లో కూడా సీసీ కెమెరాల్లున్న తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏదైనా ఘటనలు జరిగినప్పుడు బాధ్యులైన వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయన్నారు. సీఐ వెంట సిబ్బంది ఉన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

-అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగరంలో వసతుల కల్పనకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 16 ఆర్జీలు వచ్చాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారవేదిక వచ్చిన ఆర్జీలు కొని ్న వీకర్ సెక్షన్ కాలనీ సమీపంలో దిలీప్‌నగర్ నందు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు జానకి రామిరెడ్డి, రమణారెడ్డి, సంతోష్‌కుమార్ తదితరులు విన్నవించారు. వెంకటనాయుడు కళ్యాణ మండపం సమీపంలోని బాలాజీనగర్ నందు రహదారులు, మురుగుకాల్వలు నిరి ్మంచాలని స్థానికులు చంద్రశేఖరయ్య, సత్యనారాయణరెడ్డిలు కోరారు. 105వ సచివాలయ పరిధిలో విజయలక్ష్మీనగర్ నందు మట్టి రహదారి అధ్వాన్నంగా ఉందని సిసి రహదారి నిర్మించాలని స్థానికులు ప్రవీణ్, భాను, నాగరాజు రవి తదితరులు విన్నవించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్ చిన్నరాముడు, ప్రజారోగ్యఅధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, పిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, టిడ్కో అధికారి పెంచలయ్యలు పాల్గొన్నారు.

## దళారులు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

**హోళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



ఆలూరు నియోజకవర్గం లో విండో మరియు సోలార్ విద్యుత్ ఉత్పత్తికై రైతులు దగ్గర భూములు తీసుకుంటున్న కంపెనీలు రైతులను దగా చేస్తున్నాయని హెబ్బటం వన్నూరప్ప వెంకటరాముడు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి వెళ్లి ఆయా కంపెనీ దళారులు రైతులను మాయ మాటలు చెప్పి సంవత్సరానికి 30 నుండి 40 వేల రూపాయలు ఒక ఎకరానికి ఇప్పిస్తామని గ్రామంలో తిరుగుతున్నారన్నారు అలాగే ఏ గ్రామంలో భూములయితే ఉంటాయో వాటిని ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు మరే అవసరాలకు తీసుకున్న వన్ ఇస్ టూ త్రీ గా రైతులకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంటే పవన విద్యుత్ మరియు సూర్య రష్మీ విద్యుత్తుతో విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలు రైతులు దగ్గర చౌకగా భూములు భూములు దోచేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. అయితే రైతులకు 12 లక్షల నుండి 15 లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ గ్రామాల్లో దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తెలియజేశారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం



**రుద్రవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని జిల్లా ప్రొగ్రామ్ అధికారి, వైద్యాధికారి అంకిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆలమూరు, నర్సాపురం, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో వైద్యాధికారులు, సిబ్బంది సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాలను కలుపుకొని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 3,295 మంది పిల్లలు ఉండగా 3,213 మంది పిల్లలకు అల్బెండజోల్ 400 మిల్లిగ్రాముల మాత్రలను పిల్లలకు వేశామని వైద్యాధికారులు గాయత్రి, అమర్నాధ్‌రెడ్డి తెలిపారు. అలాగే నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు 1,664 మంది పిల్లలు ఉండగా 99 శాతం మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేశామని వైద్యాధికారులు బాబు, జయలక్ష్మీ తెలిపారు. రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో 4,820 మంది పిల్లలు ఉండగా అందరికి అల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వైద్యాధికారి శ్రావణి తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అబ్బెండజోల్ టాబ్లెట్ యొక్క అవశ్యకతను వివరించిన డాక్టర్ మోతిలాల్ నాయక్



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని పాఠశాలలు మరియు అంగన్‌వాడీ సెంటర్ల యందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా 2,347 మంది పిల్లలకు గాను 2,291 మంది విద్యారు ్థలకు అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగిందని మిగిలిన వారు ఈనెల 17న తప్పక వేయించుకోవాలి ్సందిగా కల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.మోతిలాల్ నాయక్ తెలిపారు. ఈసందర ్భంగా ఆయన అబ్బెండజోల్ మాత్రల యొక్క అవశ్యకతను విద్యార్థులకు తెలియజేసి నులిపురుగుల వల్ల కలిగే శారీరక రుగ్మతలను గురించి నులిపురుగులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఫరీదా, ఏఎన్ఎం రేష్మ, ఆశా వర్కర్ సుజాత, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి యోగా లీగ్ పోటీలు

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పెద్దపాడులోని వేదాన్షి పాఠశాల యందు నిర్వహిస్తున్న 1వ వార్డుస్థాయి యోగా లీగ్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈసందర ్భంగా ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ రేణుక ముఖ్య అతిథిగా హాజరయి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యోగా అసోసియేషన్ అఫ్ కర్నూలు జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అనేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజలను ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపి చైతన్యం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ లీగ్ పోటీల ఓవరాల్ ఛాంపియన్‌లుగా కర్నూలు జిల్లా జట్టు లీగ్ పోటీల ఓవరాల్ ఛాంపియన్లుగా కర్నూలు జిల్లా జట్టు 105 పాయింట్ నిలిచిందని, 95 పాయింట్లతో అనంతపురం జిల్లా జట్టు రెండవస్థానంలో నిలువగా, 92 పాయింట్ల నంద్యాల జిల్లా జట్టు మూడవ స్థానంలో నిలిచిందని వివరించారు. కార్యక్రమంలో వేదాన్షి పాఠశాల కరస్పాండెంట్ పరమేష్ పోటీల నిర్వాహక అధ్యక్ష కార్యదర్శులు దండు విద్యాసాగర్, ఫయాజ్ జిల్లా యోగ సంఘం సభ్యులు ఈశ్వర్ నాయుడు, ముంతాజ్ బేగం, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాలు

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త**

మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో మంగళవారం నుంచి గురువారం వరకు తాత లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగునని గ్రామపెద్దలు,ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు.ఈ ఉత్సవాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు,పోటీలు నిర్వహింపబడు నన్నారు.మంగళవారం రోజు మంగళవాయిద్యాల నడుమ గంధం కార్యక్రమం జరుగునన్నారు.బుధవారం రోజున ఉరుసు నిర్వహింపబడునన్నారు.ఉరుసు రోజున మాటీవి కళా కారులచేత రెలారెలా జానపద సంగీత విభావరి మిమిక్రీ గోపాల్ బృందంచేత అద్భుత ప్రదర్శన నిర్వహింపబడును.గురువారం రోజున కిస్తీ కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయన్నారు.ఉరుసు ఉత్సవాల సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఉందన్నారు.విజేతలకు బహుమతులు 20వేలు,10వేలు,5వేలు గెలుపొందిన వారికి అందజేస్తామన్నారు.కబడ్డీ పోటీల్లో ఉంటా యన్నారు.విజేతలకు 20వేలు,15వేలు,10వేలు,8వేలు,6వేలు,5వేలు ఇస్తామన్నారు.13వ తారీఖున పాలపండ్ల ఎద్దుల పందెం పోటీలు నిర్వహిస్తామన్నారు.విజయం సాదించిన వాటికి రూ 50వేలు,30వేలు,20వేలు,10వేలు,5వేలు అందజేస్తామన్నారు.ఈ పోటీల్లో పాల్గొనే వారు ఉత్సవ కమీటీ సభ్యలకు తెలియజేసి ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమో దు చేసుకోవాలన్నారు.సంప్రదించ వలిసిన పోన్‌నెంబర్లు,9989028249,94406370 27,9652025099,7702630416 సంప్రదించాలన్నారు.ఈ ఉత్సవాల సందర్భంగా 11వతేది నుంచి 13వతేది వరకు అన్న సంతర్పణ కార్యక్రమం శిరీష,చుక్క శంకర్‌గౌడు వార్లు చేస్తారన్నారు.ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామపెద్దలు,ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు.

## స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలి



**మంత్రాలయం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలని జైభీం ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాను కోరారు.సోమవారం స్థల సమస్యను పరిష్కరించాలని కోరుతూ పిజిఆర్‌ఎస్‌లో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని స.నం 113లోని 3.54 ఎకరముల భూమిలోమాదిగ సామాజిక వర్గంవారు గడ్డివాములు వేసుకున్నారన్నారు.అయితే గ్రామంలోని అన్నికులాల వారు చనిపోయిన శవాలను ఇక్కడే దహన సంస్కారాలు చేసేవారన్నారు.చనిపోయిన వ్యక్తుల మృతదేహాలను ఖననం చేయడం వలన దళితులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.ఈ స్థలంలో శవాలను ఖననం చేయకూడదని 2018వ సం.నుండి ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు.దీనికి స్పందించిన మండల అధికారులు గ్రామ స.నం 125,126లోని 3.54 ఎకరముల భూమిని స్మశానానికి కేటాయించారన్నారు.అయితే గ్రామానికి చెందిన పెద్ద పంపయ్య,పెద్ద బసన్నగౌడ్,తెలుగు భీమయ్యలు అన్యాయంగా ఆక్రమించుకున్నట్లు తెలిపారు.వారికి భూమిని వదలాలని అధికారులు నోటీసులు జారీచేసినా స్పందించకుండా ఆ భూమిని వదలడం లేదన్నారు.కావున మామీద దయవుంచి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించి మా ప్రాణాలను కాపాడాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు సోమన్న,మహేష్,ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం

**దేవనకొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవర్త :**

మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవంను రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులచే సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు దేవాదాయ శాఖ ఈఓ వీరయ్య తెలిపారు. ఉదయాన్నే స్వామి వారికి వేద పండితులు ఆకుపూజ, కుంకుమార్చన, మహామంగళారతితో పాటు తదితర పూజలు చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# కోడుమూరు శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాల ఉత్సవాలను చూసోద్దాం .. రండి

- గుమ్మటోత్సవాలు ప్రారంభం
- 13న అమ్మవారి రథోత్సవం
- 12 నుంచి గ్రామీణ క్రీడల కోలాహాలు

**కోడుమూరు,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి తిరుణాల ఉత్సవాలు సోమవారం రోజున అమ్మవారి గుమ్మటోత్సవంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. పది రోజుల పాటు జరిగే అమ్మవారి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు సర్వం సిద్దం చేస్తున్నారు. 10న అమ్మవారి గుమ్మటోత్సవంతో పాటు,11వ తేదిన ప్రభోత్సవ వేడుకలు,12న నంది ధ్వజశావ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా గురువారం అమ్మవారి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేస్తున్నారు. అలాగే శుక్రవారం అమ్మవారి



తిరుగు రథోత్సవ వేడుకలు,15న పారువేట,16వ తేదిన వసంతోత్సవ వేడుకలతో శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాల ఉత్సవాలను ముగియనున్నాయి. అమ్మవారి జాతర ఉత్సవాలను ప్రారంభం కావడంతో ధర్మకర్తలు శ్రీ ఛౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అదే విధంగా రెండు రోజుల పాటు సాగే అమ్మవారు రథోత్సవ వేడుకలకు తేరును ప్రత్యేక అలంకరణలతో అలంకిరించారు.

**12న అలరించనున్న గ్రామీణ క్రీడలు :** మూడు రోజుల పాటు కోడుమూరులో గ్రామీణ క్రీడలను బుధవారం నుంచి ప్రారంభించేందుకు నిర్వాహకులు సర్వం సిద్దం అయ్యారు. ఈ క్రీడలల్లో పాల్గొనే క్రీడలల్లో పాల్గొనేందుకు ఆయా గ్రామాల నుంచి క్రీడాకారులంతా తమ సత్తా చాటుకునేందుకు క్రీడలల్లో పాల్గొనేందుకు కోడుమూరుకు భారీగా రానున్నారు. దాదాపు 16 ఆటలల్లో నిర్వాహకులు వివిధ క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది గ్రామీణ క్రీడలతో పాటు దాదాపు రెండు దశాబ్దకాలంగా నిల్చిపోయిన వాలీబాల్ పాటీలను కూడా ఈ ఏడాది నుంచి ప్రారంభం కానున్నడంతో ఇక్కడి ప్రజలంతా హర్షిస్తున్నారు. ఈ పోటీలను పురుషులకు,మహిళలకు కూడా వాలీ బాల్



పోటీలను నిర్వహిస్తున్నడంతో అందరికీ క్రీడలపై ఆసక్తిరేకితిస్తోంది. ఏది ఎమైన గత మూడేళ్ల పాటు నిల్చి పోయిన గ్రామీణ క్రీడల కలను మళ్లీ పున: ప్రారంభిస్తున్నడంతో క్రీడలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయనే ఉత్సాహన్ని నింపడం అభినందనీయమే అని చెప్పాలి.

# విధ్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలి: జిల్లా కలేక్టర్

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త**

జాతియ నులిపురుగుల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకోని విధ్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా మింగించాలని నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజాకుమారి ఘనియా అధికారులను ఆదేశించారు. సుండిపెంటలోని జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహంచిన నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలేక్టర్ రాజకుమారి ఘనియా మాట్లాడుతూ నులిపురుగుల వల్ల మనకు ఎన్నో సమస్యలు శరీరంలో ఉత్పన్నమవుతాయని అన్నారు. నులిపురుగులు ఉండటం వల్ల శరీరంలో జీర్ణ సమస్యలు, రక్తహీనత నీరసం కలుగుతుందన్నారు. విధ్యార్థిని, విధ్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 1-19 సంవత్సరాల విధ్యార్థులచేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ప్రధానోపాద్యాయులను ఆదేశించారు. ఈ నెల 17వ తేది మాప్ అప్ రౌండ్‌లో కచ్చితంగా నులిపురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆధికారులను



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాక ఆధికారి డా. వెంకటరమణ, మెడికల్ అధికారులు, హైస్కూలు విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

## శ్రీఅహోబిలేషుని ఉత్సవ పల్లకీ పూజలు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** శ్రీఅహోబిలేషుని పారువేట ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంవి నగర్‌కు చేరుకున్న అహోబిలేషుని ఉత్సవ పల్లకీకి పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీడిఓ కార్యాలయంచేరుకున్న పల్లకీకి ఎంపీపీ గజ్జల రాఘవేంద్రరెడ్డి, యాదవాడ వైసీపీ నాయకులు నరసింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అలాగే వ్యవసాయశాఖ కార్యాలయ అధికారులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు రిజిష్టర్ కార్యాలయ అధికారులు, విద్యాశాఖాధికారులు అగ్నిమాపకశాఖాధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్న పల్లకీకి డిఎస్పీ ప్రమోద్‌కుమార్, సిఐలు మురళీధర్‌రెడ్డి, చిరంజీవి, ఎస్ఐలు హరిప్రసాద్, నగినా, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ పల్లకి చింతకుంట గ్రామం చేరుకోగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన వసతి గృహానికి భూమి పూజ



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కల్లూరు మండలం పర్ల గ్రామంలో నూతన బాలుర వసతి గృహానిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీచేసి గ్రామంలో ఎటువంటి అంటు వ్యాధులు ప్రబలకుండా రోగులకు మందులు, వారికి ఆరోగ్యపరంగా ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సిబ్బందికి అదేశించారు. ఈకార్యక్రమంలో పర్ల నాయకులు ఎంపీటిసి మేకల శేషన్న, శేఖర్, రామగిడ్డయ్య, మహానంది రవి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి రామాంజనేయులు, మాజీ ఎంపిటిసి మాదేశ్, పెద్దపాడు తిరుమలేష్‌రెడ్డి, సల్కాపురం దేవేందర్‌రెడ్డి, నేర్వాడ జాఫర్, గోకులపాడు వరదారెడ్డి, ఉలిందకొండ ఈవి రమణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాకారంతో ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చుతున్నాం

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కొక్కటి నేరవేర్చుతూ ముందుకెళ్తుంటే వైసీపీ వారు రైతులకు, విద్యార్థులకు అన్యాయం జరిగిందంటూ జగన్ వైసీపీ వారిని రోడ్లమీదకు పంపి పోర్లుదండాలు చేసే కార్యక్రమాలు చేస్తున్నారని దీనిని చూసి ప్రజలు జగన్‌ను చీదరించుకుంటున్నారని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి అన్నారు. రాష్ట్రం మొత్తాన్ని అస్తవ్యస్తంగా మార్చివేసి ఆర్థికంగా దివాళాతీయించి అభివృద్ధి అంటే ప్రజలకు తెలియకుండా జగన్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని సరిదిద్దుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్లుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిల్లో ఇప్పటికే కొన్నింటిని అమలు చేశామని రానున్న మేలో అమ్మకు వందనం, రైతులకు తోడ్పాటు అందించనున్నారని తెలిపారు. జగన్ హయాంలో ఇసుక బంగారం కంటే ఎక్కువ రేటుండేదని ప్రస్తుతం ఇసుక సామాన్యునికి అందుబాటులో ఉందన్నారు. కూటమికి అధికారం ఇచ్చిన ప్రజల నమ్మకాని వమ్ముచేయకుండా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అనుక్షణం ప్రజల కొరకు పాటుపడుతున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్తిని వెంకటరాముడు, ఆదోని పార్టీ నాయకులు కె ఉమాపతి నాయుడు, పత్తికొండ జె పుల్లయ్య, బెత కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపురం నరసింహాస్వామి ఆలయంలో.. ఛోరీ..!

**- హుండి ఎత్తుకెళ్లిన దుండగలు**

**రుద్రవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని నర్సాపురం గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు హుండి ఛోరీకి పాల్పడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగుల ఆలయ ముఖద్వారం గేటు తాళం పగలగొట్టి లోపలికి చొరబడి హుండి ఎత్తుకెళ్లినట్లు వారు లక్ష్మీనరసింహాస్వామి, లక్ష్మీదేవి అమ్మవారు శ్రీరాముల స్వామి, సీతాదేవి అమ్మవార్లు గోదాదేవి అమ్మవార్లకు సంబంధించి ఎటువంటి అభరణాలు చోరీకి ప్రయత్నించలేదని దుండగులు హుండి మాత్రమే ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు



రామలింగయ్య, వెంకోబరావు, సూర పుల్లారెడ్డి, నందా ్యల శివనాగయ్య, బాలీశ్వర్‌రెడ్డి చోరీ సంఘటనపై రుద్రవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 12 నుంచి 3 గంటల మధ్య దుండగులు చోరీకి పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆలయానికి సంబంధించి అనవాయితీగా సంవత్సరానికి ఒకసారి నరసింహాస్వామి జయంతి సందర్భంగా గ్రామపెద్దల సమక్షంలో హుండి లెక్కించడం జరుగుతుందని ఈ ఏడాది ఏప్రిల్ నెలలో హుండి లెక్కించాల్సి ఉందని ఈలోపు గుర్తుతెలియని దుండగులు హుండిని దొంగలించారని ఆ హుండిలో భక్తులు సమర్పించిన డబ్బు సుమారు రూ. 50వేలు ఉంటుందని వారు తెలిపారు. చోరీ సంఘటనపై కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ స్థలం అమ్మినా్నా కొన్నా ప్రభుత్వం తిరిగి స్వాధీనం..!

**: కూటమి ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం**

**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారము చేపట్టిన పెదప అన్ని షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటుందని.. మొన్న ల్యాండ్‌పూలింగ్ యాక్ట్.. తదితర నిర్ణయాలతో షాకింగ్ ఇస్తూ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అందించిన ఇళ్ల స్థలాల వ్యవహారంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది అప్పట్లో అనర్హులు ఇళ్ల పట్టాలు పొందాలని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తుంది. అనరులను గుర్తించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అనర్హులని తేలితే వారి ఇళ్ల పట్టాలను ప్రభుత్వము రద్దు చేయనుంది. ఈ మేరకు ఏపీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జయలక్ష్మి కి ఆదేశాలు ఇచ్చారు. 15 రోజుల్లో ఈ పని పూర్తి చేయాలని ఇళ్ల పట్టాల రద్దుకి ప్రభుత్వం ఎక్కువ గడువు తీయకపోవడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఈతరుణంలో ఇళ్ల పట్టాలు పొందేందుకు తమకు అన్ని అర్హతలు ఉన్నాయని లబ్దిదారులు నిరూపించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకు సంబందించి చూపాల్సిన అర్హత పత్రాలు ఐడిలు ,దృవీకరణ పత్రాలను కలెక్టర్లకు చూపించాలని అదికారులు చెబుతున్నారు. లేకుంటే ఇళ్ల పట్టాలు రద్దవుతాయని హెచ్చరిపస్తున్నారు. లబ్ది దారులకు ఉండాల్సిన అర్హతలు కె తెల్లరేషన్ కార్డు, ఇళ్లపట్టాఉ పొందిన వారికి అంతకు ముందే ఇల్లులేదా స్థలం ఉండరాదు,. ఇన్‌కం టాక్స్ చెల్లిసేఉ్తు ఉ్టంఏ ఇటంఇ పట్టా రద్దు చేస్తారు. కారు లాంటి నాలుగ చక్రకాల వాహనంఇల్ల స్థలం రద్దు ,కుల దృవీకరణ పత్రము ,కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మందికి పట్టాలు ఉన్నా ఒకరికి మాత్రమే ఉంచి మిగతావారికి రద్దు చేస్తారు(మ్యారేజ్‌సర్టిఫికెట్ ఉంటే అందరికి వర్తిపస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని అమ్మితే వారికి రద్దు చేస్తారు. అమ్మిన స్థలాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకుంటుంది. ఈప్రశ్నలతో కూడిన ప్రశ్నావళి ప్రభుత్వం రెడీ చేసింది. దీని అదారముగా అదికారులు లబ్దిదారులను పరిశీలించనున్నారు. లబ్దిదారులు ఇచ్చే వివరాలన్ని అన్‌లైన్‌లో నమోదు చేసి అ తర్వాత పట్టాలు రద్దు చేసి నోటీసులు అందచేయనున్నారు. వైసిపి పాలనలో కొందమంది అర్హత లేక పోయిన ఇళ్ల పట్టాలు పొందారని కొన్ని ఇళ్లలో ఇద్దరు లేదా ముగ్గరికి కూడా ఇళ్ల పట్టాలు ఉన్నాయని ఫైర్ అవుతున్నారు. అలానే చాలా మంది పట్టాలు పొంది అ స్థలాన్ని ఇతరులకు అమ్మోశారని కూడా విమర్శలె చేస్తున్నారుఅలానే ఇళ్ల పట్టాలు పొందిన వారిలో చాలా మంది రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోలేదని చెబుతున్నారు. దీనితోఈ వ్యవహారము రాష్ట్ర వ్యాప్తంగా కలకలంగా మారింది.

## గీత కులాల మద్యం షాపు ల లాటరీ విజయవంతం



**నంద్యాల, ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి :** ఈరోజు ప్రభుత్వం నంద్యాల జిల్లా లో గీత కులాల కు కేటాయించిన 11 మద్యం షాపులు (5 మున్సిపాలిటీ లు నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, డోన్ మరియు ఆత్మకూరు., 6 మండలాలు, జూపాడు బంగ్లా, పగిద్యాల, డోన్ రూరల్, ఉయ్యాలవాడ, కొత్తపల్లి మరియు పాములపాడు ) కు కలెక్టర్ కార్యాలయం లో వి సీ హాల్ నందు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నంద్యాల డి ఆర్ వో పర్యవేక్షణలో మరియు నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ అధికారి రవి కుమార్ గారి సమక్షంలో లాటరీ తీయడం జరిగింది... ఈ కార్యక్రమానికి ప్రత్యేక పరిశీలకులగా తిది, ఎన్ఫోర్స్మెంట్, కర్నూలు హనుమంతు రావు గారు హాజరు అయ్యారు... ఈ లాటరీ ప్రక్రియ లో విజయవంతం గా 11 షాపు ల కు 11 మందిని ఎంపిక చేయడం జరిగింది... మరో ఇద్దరు రిజర్వుడ్ ళి1, ళి2 అభ్యర్థులు ఒక్కొక షాపుకు కూడా ఎంపిక చేశారు... విజయవంతమైన అప్లికేంట్స్ కి ప్రొవిజనల్ లైసెన్స్ అక్కడే జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ అధికారి రవికుమార్ వారు ఇవ్వడం జరిగింది...

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ

**బనగానపల్లె, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మహిళ సాధికారిత కో ఆర్డినేటర్ డాక్టర్ వసుంధర పర్యవేక్షణలో విద్యార్థులతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ స్త్రీల ఆహారపు అలవాట్లల్లో అశ్రద్ద చూపకుండా ప్రతిరోజు ఆరోగ్య విషయంలో పరిశుభ్రత చూపాలని ఆమె అన్నారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న మందులను వాడాలని తెలియజేశారు. అలాగే వసుంధర మాట్లాడుతూ నేటి ఆడపిల్లలకు అనేకమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అటువంటి సమస్యల్లో విటమిన్ లోపం ఒకటని కావునా అశ్రద్ద చూపకుండా తగిన విటమిన్స్ అవసరమని తెలియజేశారు. 19 సంవత్సరాలలోపు విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండజోల్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆశావర్కర్లు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు గుండె చికిత్సకు ఇంజెక్షన్

**: వైద్యాధికారి సూపరిడెంట్ ఎ.రాయుడు**

**: రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు**

**ఆత్మకూరు,ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలో నిరుపేదలకు గుండెకు శస్త్ర చికిత్సకు రూ. 40వేలు విలువ చేసే ఇంజెక్షన్ అందుబాటులోకి రావడం మంచి శుభపరిణామని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యాధికారి సూపరిడెంట్ ఏ.రాయుడు, డాక్టర్ సౌకత్‌ఖాదర్, డాక్టర్ కే.కవితలు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గుండె పోటుకు గల కారణాలను ముందస్తుగానే పసికట్టాలని వివరించారు. ఆ లక్షణాలు ఇలా ఉఆంటాయన్నారు. చాతినొప్పి, ఆయాసం, స్పృహ కోల్పోవడం గుండె దడ వంటి లక్షణాలు వచ్చిన వెంటనే సంబందిత వైద్యాధికారులను సంప్రదించాలని గుర్తు చేశారు. 45 సంవత్సరాలు పైబడిన పురుషులకు, 55 సంవత్సరాలు పైబడిన స్త్రీలకు



గుండె పోటు వచ్చే అవకాశాలు అదికంగా ఉన్నాయని గుర్తు చేశారు. మద్యం సేవించి ఎంతో మంది నిరుపేదలు గుండె పోటుతో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. వత్తిడిలేని జీవితం, ఆరోగ్యకరంగా కొనసాగించి గుండెకు సంబందించిన రూ. 40వేలు విలువ చేసే ఇంజెక్షన్ పేద ప్రజలకు అందుబాటులోకి రావడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర ఆరోగ్యమంత్రితో పాటు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు ప్రభుత్వ వైద్యశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాప్‌నర్సు వసంత కుమారి, జూనియర్ అసిసే ంట్ కిరణ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## గృహప్రవేశంలో రాజకీయరంగు

**: ఆలూరు ఎమ్మెల్యే అల్లుడు గృహప్రవేశంలో వైసిపి, టిడిపి నేతలు**



**చిప్పగిరి, ఫిబ్రవరి, 10, ప్రభాతవార్త :** సోమవారం గుంతకల్లు పట్టణంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అల్లుడు నూతన గృహప్రవేశం లో రాజకీయ రంగు రూపు అందుకుంది. నూతన గృహప్రవేశానికి ఆలూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ లో వివిధ హోదాలోని నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున తరలిరాగా, టిడిపి నుండి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యేలు సాయినాథ్ గౌడ్ , గాది లింగప్ప ,తనయుడులు పవన్ గౌడ్, చిన్నబాబు, తో పాటు, ఆలూరు సీనియర్ రాజకీయ నేత వైకుంఠం మల్లికార్జున చౌదరి, చిప్పగిరి, ఆలూరు, మాజీ, ఎంపీపీలు భీమ లింగప్ప చౌదరి, దేవేంద్రప్ప, తో పాటు తదితర నాయకులు హాజరై ఎమ్మెల్యే వీరుపాక్షిని కలిసి సంప్రదింపులు జరిపారు. ఈనేపథంలో ముందుకు జరగబోయే రాజకీయ పరిణామాలపై రాజకీయ వేడి, సంతరించినట్లు, విశ్లేషకమైన చర్చలు కొనసాగినట్లు అఖిలపక్ష పార్టీల కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన ఆలయ ధర్మకర్తలు.



**హోళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలకు సంబంధించి పారిశుద్ధ్య, వీధిలైట్లు తదితర ఏర్పాట్లపై గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ తనయుడు సిద్ధార్థ్ తదితరులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన కార్యదర్శి రాజశేఖర్ తన సిబ్బందితో వారం రోజుల పాటు జరిగిన సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో వీధిలైట్లు, పారిశుద్ధ్య, లంక దహన పరిసర ప్రాంతంలో తగిన ఏర్పాట్లు చేయడంతో మా వంతుగా సన్మానించడం జరిగిందన్నారు. అదేవిధంగా రథోత్సవ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి సహాయ సహకారాలు ఎస్సై బాల నరసింహులు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలియజేస్తూ రథోత్సవ ఉత్సవాలు దిగ్విజయం చేసిన గ్రామ పెద్దలకు, ఆశేష ప్రజానీకానికి, ప్రతి అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణుకా రాధ్య, మరే గౌడ, రవికాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది వీరభద్ర, మాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలి

**– మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలని మంత్రాలయం ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్యుల కళ్యాణ మండపాన్ని ఎంఎల్ఏ ప్రారంభించారు. ముందుగా ఎంఎల్ఏకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కర్ణాటక రాష్ట్రం రాయచూరు శాఖ అధ్యక్షులు ఆర్ఎం నరసయ్యశెట్టి తల్లిదండ్రులు వితోభన్నశెట్టి, హనుమక్కమ్మ గార్ల జ్ఞాపకార్థం ఈ కళ్యాణ మండపం నిర్మించడం చాలా గర్వకారణమన్నారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కత్తిరించి ఈ కళ్యాణ మండపాన్ని ప్రారంభం చేశారు. వైసిపి మండల అధ్యక్షులు ప్రహ్లాద్‌ఆచార్, ఆర్యవైశ్యసంఘం నాయకులు రాయచోటిసుధాకర్‌శెట్టి, డాక్టర్ల విభాగం తాలుకా అధ్యక్షులు దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలి

**గూడూరు,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులంతా పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని గూడూరు మండల విద్యాదికారి సునీల్‌అమ్మ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలపై ఆమె విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులంతా చదువుపై పోటీ పడి పరీక్షలల్లో అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. అనంతరం నులి పురుగుల నివారణలో భాగంగా ఆమె విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి షఫీ, ప్రత్యూషా, క్రిష్ణారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.